విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మంగళవారం 9 సెప్టెంబరు, 2025 4 పేజీలు

# రెండు వైపులా షాపులను తొలగించండి :కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రోడ్డు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసి ఉన్న షాపులను సోమవారం పరిశీలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు వెంబడి షాపులను ఏర్పాటు చేయకూడదని, వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ నగరపాలక సంస్థ ప్లానింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా, అర్జీల పట్ల మానవత్వంతో కూడిన సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీ-ఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు.కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 515 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 221 , పోలీస్ శాఖకు 71, మున్సిపల్‌శాఖకు సంబంధించి 46, సర్వేకు 31, పంచాయతీరాజ్ శాఖకు 41 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, డిఆర్‌డిఎ పిడి నాగరాజ కుమారి, డిపిఓ శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డ్వామా పిడి గంగా భవాని, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్ ఈ విజయన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే

# ధాన్యం కొనుగోలు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలా చేయని వ్యాపారస్తులు మీద, మిల్లర్ల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ, రైతు సంఘం ల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ జిలా ్లకార్యదర్శి అరిగెలసాయి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు గిట్టుబాటు ధర విషయంలో ప్రభుత్వం ప్రకటించిన ధర కంటే తక్కువ ధరకు మిల్లర్లు కొనుగోలు చేయటం సరైనది కాదని ప్రభుత్వం వెంటనే అటువంటి వారిపై చర్య తీసుకోవాలన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగపట్నం రమణయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఆగష్టు15 వ తేదీ నుండి ఎడగరు పంట మార్కెట్లోకి వస్తుంది. ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో ఆత్మకూరు, సంగం మండలాల్లో పంట దిగుబడి అధికంగా ఉంది. బయట రాష్ట్రాల్లో మన ధాన్యానికి మంచి డిమాండ్ ఉన్నది. డిమాండ్ ఉన్నప్పటికీ రైతులకు గిట్టుబాటు ధర అందడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన పుట్టి కంటే తక్కువకి రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులు ధాన్యాన్ని స్వేచ్ఛగా గిట్టుబాటు ధరకు అమ్ముకునే విధంగా మండలకేంద్రాల్లో,కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాస్ మాట్లాడుతూప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే రైతు తీవ్రంగా నష్టపోతున్నారు.అందులోనూ కౌలు రైతుల పరిస్థితి మరి అధ్వానంగా తయారవుతుంది. రైతులే దేశానికి వెన్నెముక అని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమానికి అభివృద్ధికి మాత్రం వెనకడుగు వేస్తున్నారు అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిల్లాని ఖాన్, తోపాటు పలువురు సిపిఐ నగర నాయకులు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఫారెస్ట్‌లో కలప మాయం....?

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలంలో ఫారెస్ట్ భూముల్లో కలప మాయవుతుంది. ఫారెస్ట్ అధికారులు కలువాయిలో ఒక దళారితో కుమ్మక్కై చేతివాటం ప్రదర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలో విస్తారంగా అటవీ భూములు ఉన్నాయి.అందులో జామాయిల్ ,వేప ,టేకు వంటి కలప కలదు .ఐతే కొందరు కలప దళారులు ఫారెస్ట్ అధికారుల తో చేతులు కలిపి బ్లాక్ మార్కెట్లో ఫారెస్ట్ భూమిలోని కలప అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కలువాయి కి చెందిన కలప దళారి,ఫారెస్ట్ అధికారులతో కుమ్మక్కై రోజువారి మామూలు,నెల మామూలు ఇస్తూ ఎక్కడ చెట్టు కనపడిన వదలకుండా చెట్లు నరుక్కుంటూ పోతూ జేబులు నింపుకుంటున్నాడు. ముఖ్యంగా కలువాయి మండలంలో చెన్నై మద్రాస్ కాలువ పక్కన ఉన్న ఫారెస్ట్ లో జామాయిల్ చెట్లు, తోపు గుంట, బాలాజీ రావు పేట, వెంకటరెడ్డి పల్లి, ఉయ్యాల పల్లి, మాదన్న గారి పల్లి, ఎర్రబల్లి, తదితర గ్రామాల్లో ఉన్న, ఫారెస్ట్ లో జామాయిల్, వేప ,టేకు ఇంపుగా ఉంది అదును చూసుకొని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లను మేనేజ్ చేసుకుని తగిన మొత్తంలో డబ్బులు ఇచ్చి జామాయిల్ కొట్టుకొని కడప తదితర జిల్లాలకు తలిచేస్తు లక్షలు గడిస్తున్నారు. గతంలో మాదన్న గారి పల్లి ఫారెస్ట్ లో నుంచి ట్రాక్టర్లలో జామాయిల్ అక్రమంగా తరలిస్తు పట్టుబడితే తుతు మంత్రంగా చలాన వేసి వదిలిపెట్టిన ఫారెస్ట్ అధికారులు ఇది అలా ఉంటే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు దళారి ఇచ్చే ముడుపులకు ఫారెస్ట్ లోని కలప అమ్మేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కలువాయి ఫారెస్ట్ కలప అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# వీఎస్‌యులో జాతీయ విద్యా విధానంపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జాతీయ విద్యా విధానం పై అవగాహన కల్పించేందుకు ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత జండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "జాతీయ విద్యా విధానం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది. ఇది పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సృజనాత్మకత మరియు ప్రాయోగిక జ్ఞానంపై దృష్టి సారిస్తుంది. ఉపాధ్యాయులు ఈ మార్పులను స్వీకరించి విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సన్నద్ధం చేయాలి" అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి. హెచ్. విజయ మాట్లాడుతూ, "విద్యార్థులు ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలు, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తమ భవిష్యత్తును నిర్మించుకోవాలి" అని అన్నారు. ఎన్ఈపి నోడల్ ఆఫీసర్ డా. ఆర్. మధుమతి మాట్లాడుతూ, "జాతీయ విద్యా విధానం విద్యార్థులకు మల్టీడిసిప్లినరీ విద్యావకాశాలు, కోర్సుల ఎంపికలో సౌలభ్యం, మరియు గ్రామీణ స్థాయి వరకు ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చేలా రూపుదిద్దుకుంది" అని పేర్కొన్నారు. ఉత్సాహం నోడల్ ఆఫీసర్ డా. జి. విజయలక్ష్మి మాట్లాడుతూ, "ఉత్సాహం కార్యక్రమం ద్వారా విశ్వవిద్యాలయాలు విద్యతో పాటు సమాజ సేవా కార్యక్రమాలలోనూ ముందుండాలి.ఎన్ పి టీ ఈ దిశగా కీలకపాత్ర పోషిస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సుజా ఎస్. నాయర్, డా. శ్యాం భగవాన్, డా. బి.వి. సుబ్బారెడ్డి, డా. జ్యోత్స్న విద్యార్థినులు, విద్యార్థులు విశ్వవిద్యాలయ అధ్యాపకులు పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం పై అవగాహన నినాదాలు చేస్తూ వి.ఎస్యు కళాశాల నుండి కాకుటూరు గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు.

## ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి

**విశాలాంధ్ర- ముత్తుకూరు:** రైతులు ఎడ గారు పండించిన ధాన్యానికి మిల్లర్లు మద్దతు ధర ఇవ్వాలని, అలాగే రైతుల నష్టపోకుండా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చొరవ తీసుకుని మిల్లర్లతో చర్చించి రైతులకు న్యాయం చేయాలని బ్రహ్మ దేవం రైతులు కోరారు. సోమవారం కోమటి గుంట వద్ద రైతులు పండించిన ధాన్యం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఏడాది ప్రభుత్వం మండలంలో రైతులకు రెండో పంటకు సాగునీరు పుష్కలంగా ఇచ్చిందన్నారు. అయితే తాము పండించిన ధాన్యానికి దళారులు, మిల్లర్లు కుమ్మక్కై తమకు అన్యాయం చేస్తున్నారు అన్నారు. కనీసం మద్దతు ధర 16 వేల రూపాయలు అన్న ఇస్తే గాని రైతు కనీసం ఖర్చులు కూడా వచ్చే అవకాశాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మిల్లర్ల చేత రైతులకు గిట్టుబాటు ధర దక్కేలాచర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## సామర్థ్యం మేర రైతులు యూరియాను వాడాలి: ఏఓ

**విశాలాంధ్ర- వలేటివారి పాలెం:** రైతులు సాగు భూమి సామర్థ్యం మేర పంటలకు యూరియాను వాడాలని వలేటివారిపాలెం మండల వ్యవసాయ అధికారి కె.వి. శేషారెడ్డి రైతులకు సూచిం చారు. సోమవారం అమ్మవారి పాలెం లో నిర్వహించిన అధిక మోతాదులో యూరియా వినియోగంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియా అధికంగా వాడితే జరిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అమ్మపాలెం సర్పంచ్ చెన్నెబోయిన ఓబులుకొండయ్య, రైతులు, వ్యవసాయ సిబ్బంది రఘువీర్ యాదవ్, హరికృష్ణ రెడ్డి, ఇసీ ఆర్ పీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సీపీ అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర- కందుకూరు:** వై.యస్.ఆర్ సీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డిపిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్రా మధు సూదన్ యాదవ్ ఆదేశాలతో కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నియోజకవర్గ కార్యాలయం నందు సెప్టెంబర్ 9వ తేదీన జరిగే ఎరువుల బ్లాక్ మార్కెట్ పై "రైతన్నకు బాసటగా వైయస్సార్ సీపీ అన్నదాత పోరు" పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బస్తా యూరియా కోసం మండుటెండలో అన్నదాతలు నరకయాతన అనుభవిస్తుంటే కూటమి ప్రభుత్వం తమకు ఏమి పట్టదు అన్నట్టుగా వ్యవహరిస్తుందని కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలతో ప్రభుత్వానికి సంబంధం లేదన్నట్లుగా,రైతుల పంటలకు అవసరమైన ఎరువులు యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని.రాష్ట్రంలో సొసైటీల దగ్గర రైతు భరోసా కేంద్రాల వద్ద సచివాలయాల వద్ద రైతులు ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నారు.అలాగే యూరియా సరఫరా పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున తీరుకు నిరసనగా తొమ్మిదో తారీఖున ఆర్డీవో కార్యాలయం ముందు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతు పండించే ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ముక్తకంఠంతో ప్రజలందరూ రైతులకు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, బిల్లా రమణయ్య ఈదర రమేష్, కాపులూరి కృష్ణ,నన్నం పోతురాజు,నోటి వెంకటేశ్వర రెడ్డి, నల్లమోతు చంద్రమౌళి,రావులకొల్లు బ్రహ్మానందం, చెరుకూరి బ్రహ్మయ్య, పెన్నా కృష్ణయ్య, పులి రమేషు,బద్దిపూడి జయరావు, గేరా మనోహర్, పాశం కొండయ్య, తలపనేని గోపి, ఎడ్ల మాధవరెడ్డి, చీమల.వెంకట రాజా, కూరపాటి వెంకటరామిరెడ్డి, గోగినేని రామాంజనేయులు, శ్రీరామ చిన మాల కొండయ్య, కిన్నెర బ్రహ్మయ్య, కాపులూరి మధు,గాజుల కిషోర్, పటాన్ ఆయుబ్ ఖాన్,సయ్యద్ దస్తగిరి, నగళ్ళ నారయ్య, మల్లి బోయిన శివకృష్ణ, అప్పనబోయిన రాజేష్, దొడ్డమ్మరెడ్డి. మదనమోహన్ రెడ్డి,భోగిశెట్టి.దత్తాత్రేయ,బుస్సా రెడ్డి.నర్సారెడ్డి, షేక్ అల్లాభక్షు, జిల్లెల్లమూడి. కోటేశ్వరరావు, ఆళ్ల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్, మౌజుంలకు వేతనాలు చెల్లించాలి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** ఇమామ్,మౌజాన్ లకు వేతనాలు అమలు చేయాలని కోరుతూమైనార్టీ నాయకు కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి కలెక్టరకి అందజేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ నాయకులు, ఇమామ్, మౌజాన్లతోకలిసి వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిఇమామ్, మౌజాన్ లకు వేతన బాకాయిలను, అలాగే గత వైసిపి ప్రభుత్వం లో ఇస్తున్న వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూమైనార్టీ నేతలు ఖలీల్ అహ్మద్, హంజా హుస్సేనీ, సిద్దిక్, కరీముల్లా, సమీర్, మహబూబ్ భాషా, మస్తాన్ , యస్థాని, అలీమ్లు తో జిల్లా కలెక్టర్ ని కలిసి మెమోరాండం అందజేశారు.ఇమామ్,మౌజాన్ లకు ప్రభుత్వం వేతనాలు నిలిపి వేయడంతో వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కి వారిఆవేదనను తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్సీపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిమాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కంటే మిన్నగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తానని చెప్పిచంద్రబాబు ప్రజలందరినీ మోసం చేసిన విధంగానే ముస్లిం మైనార్టీలను కూడా చంద్రబాబు మోసం చేశాడని మండిపడ్డారు. ఇమామ్, మౌజాన్ లకువేతనాలు పెంచుతామని చెప్పిఈరోజు వారికి ఇచ్చే జీతాలు కూడా పూర్తిగా నిలిపివేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని అన్నారు.11 నెలల నుంచి వేతనాలు లేక ఇమామ్, మౌజాన్ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ఈ రోజు అందుకు సంబందించి స్పందన కార్యక్రమంలో ఇమామ్, మౌజాన్ లు,మైనార్టీ నేతలతో కలిసి జిల్లా కలెక్టర్కివినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఇమామ్, మోజాన్లకు వెంటనే వేతనాలు వేతన బకాయిలు చెల్లించాలని.. లేదంటే వైఎస్ఆర్సిపి పోరాటాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముస్లిం మైనార్టీ నేతలు, ఇమామ్, మౌజాన్లు పాల్గొన్నారు.

### ఇచ్చిన ఆస్తి కోసం కక్కుర్తి పడుతున్న తండ్రి

### రోడ్డున పడ్డ బిడ్డలు

**విశాలాంధ్ర-కావలి:** ఆస్తి రాసి ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసి మూడు సంవత్సరాల తర్వాత మా తండ్రి సింగంశెట్టి వెంకట నారాయణ కక్కుర్తి పడి ఆస్తి తిరిగి ఇచ్చేయాలంటూ ఆర్డివో కు ఫిర్యాదు చేసి వేధిస్తున్నారని కొడుకులు సింగంశెట్టి వెంకట మధుసూదన్ నాధమణి , కోడళ్ళు సింగం శెట్టి మంజూష, స్వాతి తెలిపారు. సోమవారం పట్టణంలోనే స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గతంలో మా అమ్మగారిని తరచూ మా నాన్న సింగంశెట్టి వెంకట నారాయణ వేధిస్తూ ఉండేవారని ఆయన వేధింపులు తాళలేక మా అమ్మ గత మూడు సంవత్సరాల క్రితం ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకుని చనిపోయిందన్నారు. ఆమె చనిపోయో ముందు ఆమె రాసిన లెటర్లు సైతం ఉన్నాయన్నారు .అయినా అప్పుడు మా నాన్న మీద మేము ఎటువంటి కేసు పెట్టకుండానే సర్దుబాటు చేసుకుని ఆయనను మంచిగానే చూసేమన్నారు. అయితే ఆ తరువాత ముగ్గురు కొడుకులు అయినా మాకు ఎవరికి వారి ఆస్తుల వాటాలను మాకు పంచి రిజిస్ట్రేషన్ కూడా ఆయనే చేశారన్నారు. అలానే మా నాన్న వాటా క్రింద 70 లక్షల వరకు తీసుకుని మా దగ్గర ఉండమన్నా ,ఉండకుండా ఆయన పెద్దపవని లోని వారి అక్క దగ్గర ఉంటానని వెళ్లిపోయారన్నారు. అయితే ఇటీవల కాలంలో ఆయన తిరిగి నా ఆస్తులు నాకు ఇవ్వాలంటూ ఆర్డిఓకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఆస్తులలో మా అన్న వెంకట రాజేష్ మా నాన్నతో కలిసి ఈ పన్నాగం పన్ని మమ్మల్ని వీధిన పడేస్తున్నరని కొడుకులు వెంకట మధుసూదన్,నాధమణి కోడళ్ళు మంజూష,స్వాతి వాపోయారు. అయితే ఇచ్చిన ఆస్తి మా ఇద్దరు కొడుకులు దగ్గర నుంచే మా నాన్న డిమాండ్ చేస్తున్నారని మా అన్న ఆస్తిని అడగటం లేదని తెలిపారు. మా నాన్నను మేము ఏ ఆరోగ్య సమస్యలు ఉన్నా చూసుకుంటామని తెలిపినా వినడం లేదని కేవలం ఆస్తి కోసమే ఆయన ఇలా వేధిస్తున్నారని మాకు మా బిడ్డలకు ,ఏమి జరిగినా మా అన్న వెంకట రాజేష్, మా నాన్న వెంకటనారాయణ మాత్రమే కారకులవుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా స్పందించి వాస్తవాలను విచారించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

## అల్లంపాటిని సన్మానించిన కోటంరెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రధాన ఉద్యోగ సంఘమైన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కి అల్లంపాటి పెంచల రెడ్డి,(సెక్రటరీ, నుడా) జిల్లా అధ్యక్షులుగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో ఆయన్ని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి సత్కరించారు. రెవెన్యూ ఉద్యోగులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని.. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కోటంరెడ్డి అన్నారు. జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పెంచలరెడ్డి విశేష కృషి చేశారని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో అత్యంత కీలకమని మెజార్టీ ఉద్యోగులు ఉన్న రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గొప్ప విశేషం అని అన్నారు. ప్రస్తుతం నుడా సెక్రటరీగా ఉన్న పెంచలరెడ్డికి నుడా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెంచలరెడ్డి మాట్లాడుతూ సన్మానించిన నుడా చైర్మన్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరచారు.

### బెజవాడ వంశీ రెడ్డికి జనతా ఫౌండేషన్ సభ్యులు శుభాకాంక్షలు

**విశాలాంధ్ర- విడవలూరు:** కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన విడవలూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బెజవాడ వంశీ రెడ్డి ని జనతా ఫౌండేషన్ సభ్యులు ప్రముఖ న్యాయవాది దాసరి ప్రసాద్ నెల్లూరులోని విపిఆర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గం లో రైతులు సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో జనతా ఫౌండేషన్ సభ్యులు పులి మనోజ్ కుమార్ మురళీధర్ సుమన్ వెంకటేష్ అంకయ్య చంద్రశేఖర్ రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు

## అన్నదాత పోరు జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం:** వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో రేపు ఉదయం 10 గంటలకు నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగే అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా రైతు వింగ్ వైస్ ప్రెసిడెంట్ కట్టా హనుమంతరావు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో అన్నదాత పడుతున్న కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకోచ్చేందుకు వైయస్ ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు అన్నదాత పోరు లో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పేదలకు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర- నెల్లూరుటౌన్: నగరంలోని స్థానిక దీన దయాల్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న పేదలకు హ్యాండ్స్ ఆన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వంద మంది పిల్లలకు పెద్దలకు ఆహారం, స్వీట్, పండ్లు అందించారు. చింత గింజల జ్యోతి కిరణ్ మరియు శ్రీమతి శివ జ్యోతి కుమార్తె కుమారి. రూపాంజలి మెడిసిన్ లో సీటు సాధించిన సందర్భంగా తన విజయానికి గుర్తుగా పేదల ఆకలి తీర్చాలనే మంచి సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ డి. రమేష్, జ్యోతి కిరణ్, రూపాంజలి, సాయి సహస్ర, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పి.హెచ్.పి అధ్యక్షునికి సన్మానం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు:నేత్రదాన పక్షోత్సవాల్లో విశేష ప్రతిభ కనపరిచి, ప్రజలను, విద్యార్థులను చైతన్యవంతం చేసిన కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలను అధికారులు సత్కరించి, మెమెంటో అందించారు. సోమవారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన నేత్రదాన పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమంలో డియం. హెచ్.ఓ డా. వి.సుజాత, ఏ.డి.యం. హెచ్.ఓ డా. షేక్ ఖాదర్ వలీ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డా.యం.శార్వాణి చేతుల మీదుగా పి. హెచ్.పి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాలుకు శాలువ కప్పి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నేత్రదాన పక్షోత్సవాలలో పీ. హెచ్.పీల కృషి మరువలేనిది అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో, విద్యార్థుల్లో నేత్రదా నంపై అవగాహన కల్పించారని అన్నారు. మెమెంటో అందుకున్న శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ మనిషి మరణానంతరం (కార్నియా) నేత్రదానమును విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉన్నట్లయితే నేత్రదాన కార్యక్రమం విజయవంతమ వుతుందని, చూపుని కోల్పోయిన అంధులకు సరైన సమయంలో నేత్రాలను అమర్చి వారి కళ్ళల్లో వెలుగును నింపిన వారమవుతారని, మా అసోసియేషన్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, డివిజన్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినామని, దానికి గుర్తుగా ఈరోజు శాలువా మెమెంటోతో సన్మానించడం జరిగినదని, నేత్రదానంపై మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచటంలో భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీ. హెచ్.పీ ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, నాయకులు నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం భోజనానికి వితరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన పథకంకు చేయూతగా రాపూరు పట్టణముకు చెందిన దామి శెట్టి సురేష్ (బంగా రు గుడి) 6,000 విలువ చేసే వంట సామాను విరాళంగా అందచేయ డం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ వి.హనుమంతయ్య తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వి.హనుమంతయ్య మాట్లాడుతూ మారుమూల గ్రామాల పేద విద్యార్థుల ఆకలిని తెచ్చేందుకు గత సంవత్సర కాలంగా రాపూరు పరిసరాల ప్రాంతంల దాతలు సహకరించడం మూలంగా ఈ కార్యక్రమంను విజయవంతంగా కొనసాగించడం జరుగు తున్నది. ఈ సందర్భంగా దాతలు అందరికీ కళాశాల తరపున ప్రతేక కృతజ్ఞత లు తెలుపుతున్నామని వి హను మంతయ్య తెలిపారు.

# వైభవంగా స్కంధపురి నైమిశక్షేత్ర గ్రహణ శుద్ధి పూజలు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు కోవూరు రోడ్డు నైమిశక్షేత్ర ఆలయ సముదాయాన్ని సంపూర్ణ చంద్ర గ్రహణ సందర్భంగా నిన్న సాయంత్రం మూతవేసి గ్రహణా నంతరం నేడు సంప్రోక్షణలు నిర్వహించారు. ఆలయ వ్యవ స్థాపకులు శ్రీ గంజాం శేషాచార్యులు, సంపత్ కుమార్ విఖనస మహర్షి విగ్రహ దాత నారాయణం రాధాకృష్ణమాచార్యులు ప్రముఖ ప్రవచనకర్త విశ్రాంత ఉపాధ్యాయులు వాకాణి శేషాచా ర్యులు తదితరులు అభిషేకాది కర్యక్ర మాలలో పాల్గొని విశేషపూజలు నిర్వహించారు. పలువురు భక్తులు గ్రహణ దోష పరిహారార్థం ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకొని ఆనందానుభూతిని పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు: ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలా చేయని వ్యాపారస్తులు మీద, మిల్లర్ల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) ఆత్మకూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆగస్టు15 వ తేదీ నుండి ఎడగరు పంట మార్కెట్లోకి వస్తుంది. ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో ఆత్మకూరు,సంగం మండలాల్లో పంట దిగుబడి అధికంగా ఉంది .అందులో ముఖ్యంగా సాగు చేస్తున్నారు. దళారులు మిల్లర్లు వారు 16000 పుట్లు కొంటున్నారు. బయట రాష్ట్రాలు తమిళనాడు, కర్నాటక,తెలంగాణ నుండి వ్యాపారస్తులు వచ్చి ఆ ధాన్యాన్ని అధిక ధరకు కొంటున్నారు. బయట రాష్ట్రాలు వారు నేరుగా రైతులు వద్దకు రావడం లేదు, కొన్ని ప్రాంతాల్లో బ్రోకర్లు ను పంపించి దళారుల ద్వారా ధాన్యం తీసుకుంటున్నారు.బయట రాష్ట్రాల్లో మన ధాన్యానికి మంచి డిమాండ్ ఉన్నది. డిమాండ్ ఉన్నప్పటికీ రైతులకు గిట్టుబాటు ధర అందడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన పుట్టు కంటే తక్కువకి రైతుల వద్ద కొనుగోలు చేస్తే దానిని నేరంగా పరిగణించి కేసు నమోదు చేయాలి. ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే రైతు తీవ్రంగా నష్టపోతున్నారు. అందులోనూ కౌలు రైతుల పరిస్థితి మరి అధ్వానంగా తయార వుతుంది. రైతులే దేశానికి వెన్నెముక అని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమానికి అభివృద్ధికి మాత్రం వెనకడుగు వేస్తున్నారు. రైతులు ధాన్యాన్ని స్వేచ్ఛగా గిట్టుబాటు ధరకు అమ్ముకునే విధంగా మండలకేంద్రాల్లోకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. రైతులను మోసం చేసి ధాన్యాన్ని తక్కువ ధర కు కొనుగోలు చేసే వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇండ్ల అంకమ్మ, టౌన్ నాయకులు ఎన్. కొండయ్య,రైతులు పాల్గొన్నారు.

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన

# నవదుర్గ నృత్య రూపక ప్రదర్శన

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు పట్టణం పి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలు నందు బ్యాంక్ ఆఫ్ ఇండి యా 120 వ ఫౌండేషన్ డే సెలబ్రేషన్స్లో కావలి పట్టణం క్రిస్టియన్ పేటలోని సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత, విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్, చిన్నారులు ,శివ తనుశ్రీ, వీక్షిక,భవిష్య, ద్రాక్షాయని, యశశ్రీ విద్య, క్రిష్ణ ప్రియ,మోక్షిక సాయిశ్రీ, దుర్గా పావని, ఖ్యాతి, సుగాత్రిక సాయిశ్రీ, దీక్షిత, అర్షియ, వైష్ణవిలు చేసిన నవదుర్గ ప్రత్యేక నృత్య రూపక ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వై.ఓ.నందన్, నెల్లూరు సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ సి హెచ్ సౌజన్య, బ్యాంక్ ఆఫ్ ఇండియా జెనరల్ మేనేజర్ ఎఫ్ జి ఎం ఓ హైదరాబాద్ మనోజ్ కుమార్ శ్రీవాస్తవ,జోనల్ మేనేజర్ విజయవాడ జోన్ ఎం వి వి బంగార్రాజు, డిప్యూటీ జోనల్ ఆఫీసర్, విజయవాడ జోన్ నబ్యిన్ మొహంతిలు మాట్లాడుతూ నవదుర్గ నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను,నాట్య గురువు గంగపట్నం లిఖితను, మహిషాసురుని పాత్రలో నటించిన విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్లను అభినందించారు. రాబోవు రోజుల్లో అనేక ప్రదర్శనలు చేసి అందరి ప్రశంసలు అందుకోవాలని తెలిపారు.

### కళాశాల ప్రిన్సిపాల్ను సన్మానించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాల రాపూరు నందు ఉపాధ్యాయ దినో త్సవం పురస్కరించుకొని ప్రిన్సిపా ల్ బి.క్రిష్ణవేణి కి కళాశాల అధ్యాప క, అధ్యపకేతర సిబ్బంది ద్వారా గురు పూజోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాపూ రు ఎంపిడిఓ భవాని ముఖ్య అతి థిగా పాల్గొని అమె చేతులమీదుగా ప్రిన్సిపాల్ క్రిష్ణవేణిని సన్మానించారు. విద్యార్థులకు క్రమశిక్షణ మంచి నడవడికతో చదువుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులం దరికీ కలంను బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ భవానికి అధ్యాపక అధ్యాపకేతర బృందంచే ఆత్మీయ సత్కారం చేయడం జరిగిందిఈ కార్యక్రమం లో అధ్యా పక అధ్యాపకేతర సిబ్బంది విద్యా ర్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం పింఛన్లను మంజూరు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర- ముత్తుకూరు: రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గం కార్యదర్శి తుంగ ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు.ఎంపీడీవో నాగమణి మాట్లాడుతూ పింఛన్లు మంజూరుకు ఆప్షన్ ప్రభుత్వం ఇంకా విడుదల చేయలేదని విడుదల చేయగానే అర్హులైన వారందరికీ పింఛన్లు ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముత్తుకూరు సిపిఐ మండల కన్వీనర్ షేక్ ముజీబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వైసిపివి గొంతెమ్మ కోరికలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : వైసిపి అధినేత నాయ కులది గొంతెమ్మ కోరికల్ని జనసేన సర్వేపల్లి నియోజక వర్గం సమన్వయకర్త బొబ్బే పల్లి సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం ఆయ న జనసేన సర్వేపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డికి ప్రతిపక్ష హోదా కావాలి ,వైసీపీ నాయకులు చేసిన అవినీతి అక్రమాలను వెలికి తీయకూడన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి పోకపోయినా ప్రతిపక్ష హోదా ఇచ్చే యాలి ఇదెక్కడి కోరికలు సజ్జల రామకృష్ణారెడ్డి అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ఉంటే. వైసీపీ మాత్రం నక్క చేష్టలు చేస్తుంది. వైసిపి నాయకులారా మీకు ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా బుద్ధి చెప్తారని అదేవిధంగా మీకు రాబోయే రోజుల్లో రాజకీయ భవిష్యత్తు ఉండదని తెలియజేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున్ పొట్లూరు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# అధిక యూరియా వల్ల రైతుకు నష్టం

విశాలాంధ్ర- ముత్తుకూరు: అధిక మోతాదులో యూరియాని రైతులు పంటలకు వాడడం వల్ల రైతులకు కలిగే నష్టాలను కష్టాలను మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నరాణి వివరించారు. మండ లంలోని పొట్టెంపాడు గ్రామంలో జరిగిన రైతుల కు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అధిక యూరియా వాడకం వలన కలిగే దుష్ప్రభావాలను గురించి రైతులకు తెలియజేసారు.. అనంతరం ఇందుకూరుపేట సబ్ డివిజన్ ప్రకృతి వ్యవసాయ కో ఆర్డినేటర్ దశయ్య మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి, సేంద్రియ వ్యవసాయం వలన ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. ఆసక్తి గల రైతు లకు నవధాన్యాలు సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సాగునీటి సంఘ అధ్యక్షులు పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి , వ్యవ సాయ విస్తరణాధికారి దేవరాజ్, గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్,వెలుగు సీసీ లు, సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### చల్లాయానదులకు దుప్పట్లు, చీరలు పంపిణి

విశాలాంధ్ర:రాపూరు:ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా. రాపూరు మేజర్ పంచాయతీ లోని రాపూరు పట్టణం లోనిసాయిబాబా మందిరం సమీ పంలో ఉన్నచల్లయానాదులకిదుప్ప ట్లు చీరలు కేక్ కటింగ్ పంచిపెట్టిన రాపూరు మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులురాలు కొండాపురం కస్తూరి. వీర మహిళలు పామర్తి విజయ, పి సునీత పచ్చగళ్ళ శంకర మ్మకొండాపురం చందు శివశంకరు, నాని నవీన్ తదితరులు పాల్గొన్నా రు.

## రుణాల మంజూరు చేయాలని జెసికు వినతి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య జెసి కార్తీక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు సబ్సిడీ రుణాలు అందజేస్తుందని తెలిపారు. రుణాల పొందేందుకు ఇప్పటికే అర్హులు ఆన్లైన్లో దరఖాస్తు చేసారని తెలిపారు. అధికారులు, బ్యాంకర్లు కలసి అర్హుల జాబితాను ఎంపిక చేసి ప్రకటి ంచాలని తెలిపారు. ఇప్పటికే నాలుగు నెలలు గడుస్తున్నప్పటికే అర్హుల జాబితా ప్రకటన చేయలేదని తెలిపారు. తక్షణమే జాబితా ప్రకటన చేసి, లబ్దిదారులకు అందజేయాలని కోరారు.

### మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో

## బంగారం, వజ్రాభరణాల ప్రదర్శన

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరులోని ప్రఖ్యాతి గాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం లో బ్రాండెడ్ ఆభరణాలు ప్రదర్శన ప్రారంభమైంది. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మంజీరా పాల్గొని వజ్రాభరణాల ప్రదర్శన ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తున్నారు. అద్వితీయమైన కళా నైపుణ్యంతో హుందాతనంతో కూడిన నగిషీ చెక్కిన ఆభరణాలు మగువలను ఆకట్టుకుంటున్నాయి. అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు, వివాహ మరియు పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన సెప్టెంబర్ 15 వరకు నిర్వహిస్తారు. కార్యక్రమంలో పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి :ఏఐటీయూసీ

విశాలాంధ్ర, బ్యూరో- నెల్లూరు : కలెక్టర్ ఆఫీసు నందుఉదయగిరి పంచాయతీ పరిధిలో ఏఐటియుసి కార్మికులు, ఇల్లు లేని పేదలను గుర్తించి 50 మందికి దరఖాస్తులు రాసి సచివాలయం లో 50 దరఖాస్తులు సమర్పించినాము దాదాపుగా 45 రోజులు గడుస్తున్నా ఎన్రోల్మెంట్ నెంబర్ ఇవ్వలేదు. ఒక వారం కిందట దీనిపై ఉదయగిరియం ఆర్ ఓ కి వినతిపత్రం ఇచ్చినా స్పందన లేదు. ఈ విషయం పై సోమవారం జాయింట్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేయగా దానిపైజేసీ స్పందించి ఉదయగిరి ఎంపిడిఓ కి ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి పెనుమల్లి శంకర్ కిషోర్ పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాత్రమే, చేతల ప్రభుత్వం కాదు అని ఎద్దేవా.చేసినారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఏఐటియుసికన్వీనర్ బాబా.ఫక్రుద్దీన్, కో. కన్వీనర్ బి.సునీల్, జమీర్ పాల్గొన్నారు.

## పశు వైద్యశాల డాక్టర్‌కు సన్మానం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని పెనుబల్లి పశు వైద్యశాల డాక్టర్ బొద్దు ప్రసాద్ కు ఘన సన్మా నం. పెనుబర్తి పశు వైద్యశాలలో డాక్టర్ గా పనిచేస్తున్న బొద్దు ప్రసాద్‌కు పదోన్నతి పొంది పశ్చిమగోదావ రి జిల్లా పెనుకొండ మండల పశు వైద్యశాలకు అసిస్టెంట్ జాయింట్ డైరెక్టర్గా బదిలీ అయ్యారు.ఈ సంద ర్భంగా ఆయనకు పెనుబర్తి పశు వైద్యశాలలో సోమవారం తోటి ఉద్యోగస్తులు ఘనంగా సన్మానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పెంచల్ రెడ్డి, అఖిల్ , జాన్ , రవి, రమణయ్య, లక్ష్మీ భవాని, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం :దివి శివరాం

విశాలాంధ్ర- కందుకూరు: కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి సభ్యులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి. శివరాం నాయకత్వంలో కందుకూరు సబ్ కలెక్టర్ ని కలవడం జరిగింది. నియోజకవర్గంలో అనేక గ్రామాలకు రాళ్ళపాడు ప్రాజెక్ట్ నుండి కలుషిత నీరు వస్తున్నదని త్రాగడానికే కాకుండా కనీసం వాడుకో వడానికి వీలుకాని స్థితిలో నీరు ఉన్నదని సబ్ కలెక్టర్ కి వివరించారు. డాక్టర్ దివి. శివరాం మాట్లాడుతూ తాము అన్ని దశల్లో రాళ్లపాడు నుంచి తాగునీటి కోసం గ్రామాలకు సరఫరా అయ్యే నీటిని సేకరించి ఒంగోలు, హైదరాబాద్ లోని నీటి నాణ్యత లాబ్స్ నందు తమ సొంత ఖర్చులతో నీటి పరీక్ష చేయించగా నీరు ప్రస్తుత స్థితిలో త్రాగేందుకు, కనీసం పశువులకు వాడేందుకు కూడా యోగ్యంగా లేవని తేలింది అని ఆ లాబ్ రిపోర్టులను సబ్ కలెక్టర్ కి అందించడం జరిగింది. రాళ్లపాడు నీటిమట్టం అడుక్కు చేరుతున్నదని , సోమశిల ప్రాజెక్టు నుండి మనకు రావలసిన 150 టి ఎమ్ సీ ల నీటిని రాళ్లపాడు కు తక్షణం చేర్చుకునేలా ఏర్పాట్లు జరగాలని శివరాం సూచించారు. ఆర్ డబ్ల్యు ఎస్ డిపార్ట్మెంట్ పనితీరు సరిగా లేదని, ఫిషరీస్ శాఖ పర్యవేక్షణ కొరవడిందని ఆ రెండుశాఖలు సమన్వయంతో రాళ్లపాడు సమస్యకు పరిష్కారం తేవాలని సూచిం చారు. ఈ సమస్యను నీటి సరఫరా సమస్యను , టెస్ట్ రిపోర్ట్ లను స్థానిక శాసనసభ్యులు ఇంటూరి.నాగేశ్వరరావు దృష్టికి కూడా అభివృద్ధిమండలి తీసుకుని వెళుతుందని ఆయన సబ్ కలెక్టర్ కి వివరించారు.అందుకు సబ్ కలెక్టర్ స్పందిస్తూ ఆ రెండు శాఖలతో మాట్లాడతానని, మొదటిగా గ్రామాల్లో ఉన్న వాటర్ ట్యాంక్ లను పంచాయతీల ద్వారా క్లీన్ చేయిస్తానని, ఎక్కడైనా నీటి పైపులు దెబ్బతిని నీరు కలుషితం అవుతున్నదేమో పరిశీలించి తగిన ఏర్పాట్లు చేస్తానని, సోమశిల జలాశయం నుంచి నీటిని విడుదల చేయించే క్రియను స్థానిక శాసన సభ్యుల వారి దృష్టికి,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే డివిజన్ లోని ఎస్సీ ,ఎస్టీ, బీసీ, హాస్టల్ ను పరిశీలించి, వార్డెన్లు సరిగా పనిచేసేలా, మరియు అక్కడి హాజరు, చదువు, వసతి తదితర సదుపాయాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అభివృద్ధి మండలి ఉపాధ్యక్షులు పాలేటి .కోటేశ్వరరావు , కాకుమాని మాధవ రావు , బూసి సురేష్ సిపిఐ తోకల వెంకటేశ్వర్లు,కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో జి. ఇమ్మాన్యూల్ బీజేపీ, తదితరులు పాల్గొన్నారు

### అయ్యా...

## నేను బతికే ఉన్నా

#### నాకు రేషన్ కార్డు ఇప్పించండి.సబ్ కలెక్టర్ కు వినతి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. అర్జీదారుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సబ్ కలెక్టర్ డి. హిమ వంశీ అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాల యంలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రజలను ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుకోకుండా ప్రజల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. వలేటివారిపాలెం మండలంలోని శాఖవరం గ్రామానకు చెందిన వడ్లమూడి అగరత్తమ్మ ఒంటరిమహిళ. కూలి,నాలీ పనులను చేసుకుంటూ జీవనము సాగిస్తున్నారు. సెప్టెంబర్ నెల తనకు రూ 4000 నగదును సిబ్బంది అందజేశారని చెప్పారు. ఇటీవల జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమెకు కార్డును సచివాలయ సిబ్బంది అందజేయలేదు. రేషన్ కార్డు నెంబర్ 2817009251 ను సచివాలయానికి వెళ్లి సిబ్బందికి సమస్యను తెలియజేశారు. సిబ్బంది ఆధార్ నెంబర్ ను నమోదు చేసి ఆమె వివరాలను పరిశీలించగా ఆమె మృతి చెందినట్లు ఉందని సబ్ కలెక్టర్ కు ఆమె సమస్యను నుంచి అర్జీని అందజేశారు. ఆమె తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దక్షిణ భారత హిందూ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పరీక్షలు

విశాలాంధ్ర- కలువాయి:.కలువాయి మండలంలోని చీపినాపి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 2025-2026 సంవత్సరం దక్షిణ భారత హిందీ ప్రచార సభ (డిబిహెచ్‌పి) నిర్వహించే పరీక్షల సంబంధించి 61 మంది విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ (డి బి హెచ్ పి)ప్రతి సంవత్సరం సెప్టెంబర్, ఫిబ్రవరి నెల రెండవ శనివారము, ఆదివారం సెలవు రోజుల్లో ఎగ్జామినేషన్ నిర్వహిస్తారనీ చీఫ్ నాపీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ తెలిపారు. తొమ్మిది లెవెల్స్ రెగ్యులర్ కోర్సులు చదువుతూ సమాంతరంగా శెలవు దినాలలో పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉందనీ అన్నారు.సర్టిఫికెట్స్ ఆధారంగా లాంగ్వేజ్ హిందీ పండిట్ ట్రైనింగ్ లో జాయిన్ కావచ్చు. పూర్తి అయిన తరువాత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరి జీవితంలో స్థిరపడడానికి అవకాశం ఉందన్నారు. 2025-26 సంవత్సరానికి ఎగ్జామినేషన్ సెంటర్ కూడా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చీపినాపి . కలువాయి మండలం ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే ఈ 9493169758 నెంబర్ కి లేక షేక్ ఇలియాజ్ ఎస్ ఏ (హిందీ)94912 36467 సంప్రదించ వచ్చని , భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ వివిధ భాషల్లో పాఠశాల విద్యార్థులు ప్రవేశం కల్పిస్తే అభిరుచికి తగ్గట్టుగా రాణిస్తారని 1968 సంవత్సరం లోనే త్రిభాషా సూత్రం నేషనల్ పాలసీ రెజెల్యూషన్ ద్వారా అమలు లోనికి తెచ్చారని తెలిపారు. చీపి నాపి హై స్కూల్ లో ప్రస్తుతం పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు కే.వి.మోహన మురళి కూడా డి ఎం హెచ్ పి పరీక్ష రాసి విజయం సాధించాడని ఆయన కొనియాడారు.

## కళా ఉత్సవ్ కాంపిటీషన్స్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు, మోడల్ స్కూల్, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న 9, 10, 11, 12 వ తరగతుల విద్యార్థినీ, విద్యార్థులకు ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్, డాన్స్, థియేటర్ ఆర్ట్స్, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ మెథడ్స్, విజువల్ ఆర్ట్స్, ఓకల్ మ్యూజిక్ లకు సంబంధించి వ్యక్తిగత మరియు గ్రూప్ విభాగాలలో సెప్టెంబర్ 11, 12 వ తేదీలలో జిల్లా విద్యా శిక్షణ సంస్థ( డైట్) మైనంపాడు నందు జరుగుతాయని మైనంపాడు డైట్ కళాశాల లెక్చరర్ సంగా మహేంద్ర సోమవారం ఎం ఆర్ సీ భవన్ లో కళా ఉత్సవ్ కాంపిటీషన్స్ పోస్టర్ ఆవిష్కరించి ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ, సమగ్ర శిక్ష మరియు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయని వీటికి పరిశీలకులుగా మైనంపాడు డైట్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్ వ్యవహరిస్తారని తెలిపినారు. అనంతరం వలేటివారిపాలెం మండల విద్యాశాఖ అధికారి మాల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ నృత్యం, కళలు, సాంస్కృతిక అంశాల పట్ల సెకండరీ స్థాయి విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని, జిల్లా స్థాయిలో జరిగే వీటిని జయప్రదం చేయాలని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనాలని తెలియ జేశారు. మండల విద్యాశాఖ అధికారి 2 మల్లికార్జున రావు మాట్లాడుతూ భారతదేశం కళలకు, సాంస్కృతిక అంశాలకు పుట్టినిల్లు అని విద్యార్థులలో ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయడమే కళా ఉత్సవ్ ప్రధాన లక్ష్యమని అన్నారు. కళా ఉత్సవ్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చుండి ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ పదమటి వెంకటేశ్వర్, వలేటివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమల్ కుమార్, పోకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రవీంద్ర కేజీబీవీ ప్రిన్సిపల్ గోవర్ధని పాల్గొన్నారు.